ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యువతకు మెరుగైన శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఐటీఐలు, పరిశ్రమలు సమన్వయంతో పనిచేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

2. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా ఈరోజు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

3. 2030 నాటికి భారత దేశ బయో ఎకానమీ 300 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

4. భోపాల్‌లో జరుగుతున్న మహిళల ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఈరోజు జరిగే సెమీ ఫైనల్ లో భారత్, మలేసియాతో తలపడుతుంది.

MORN. PM-PRAGATI MEETING

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నిన్న న్యూఢిల్లీలో ప్రగతి వేదిక 55వ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో 78 వేల కోట్ల రూపాయల వ్యయం గల రహదారులు, విద్యుత్, బొగ్గు, రైల్వే రంగాలకు చెందిన ఐదు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రధానమంత్రి సమీక్షించారు. ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు నిర్మాణ నాణ్యత విషయంలోనూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని మోదీ సూచించారు. పారిశ్రామిక శిక్షణా సంస్థలైన ఐటీఐల పనితీరుతో పాటు,

ప్రధానమంత్రి స్కిల్లింగ్ అండ్ ఎంప్లాయబిలిటీ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ అప్‌గ్రేడెడ్ ఐటీఐస్ – పీఎం సేతు పథకం అమలును కూడా సమీక్షించారు. యువతకు మెరుగైన శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఐటీఐలు, పరిశ్రమలు సమన్వయంతో పనిచేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలు తమ భవిష్యత్ ఉద్యోగుల అవసరాలను అంచనా వేసి, ఐటీఐలతో అనుసంధానాన్ని పెంచుకోవాలని సూచించారు.

NSD

MORN. CONSTITUTION DAY

1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా ఈరోజు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 2015 నుంచి నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలు, విలువలను స్మరించుకోవడంతో పాటు, వాటి పట్ల మన నిబద్ధతను పునరుద్ఘాటించేందుకు ఈ రోజు ఒక సందర్భమని ప్రభుత్వం పేర్కొంది. రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుత పౌరసత్వాన్ని ప్రోత్సహించడం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యాలు.ఈ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మైగవ్ పోర్టల్ ద్వారా రాజ్యాంగ పీఠికను 23 భాషల్లో ఆన్‌లైన్‌లో చదివే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో 22 షెడ్యూల్డ్ భాషలతో పాటు ఇంగ్లీష్ కూడా ఉంది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు, స్వయంప్రతిపత్తి సంస్థలు, వివిధ విద్యాసంస్థలు దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

NSD

UREA PLANTS-APPROVED

జాతీయ యూరియా పెట్టుబడి విధానం – 2026 కింద బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరీలో ఆరు కొత్త యూరియా ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుమారు 54 వేల కోట్ల

రూపాయల వ్యయంతో ఈ ప్లాంట్ లను ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, ఎరువుల భద్రతను పెంపొందించడం, యూరియా ఉత్పత్తిలో స్వావలంబన సాధించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనాడులోని మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ – MFL, పంజాబ్‌లోని నంగల్ NFL, ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ KFL, పశ్చిమ బెంగాల్‌లోని పనాగఢ్ మ్యాటిక్స్, రాజస్థాన్‌లోని గడేపన్ CFCL, ఉత్తరప్రదేశ్‌లోని జగదీశ్‌పూర్ IIPLలో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు సుమారు 9 వేల కోట్ల రూపాయల మూలధన వ్యయం అంచనా వేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

CABINET- MoU

ఏవియేషన్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ రంగంలో నైపుణ్యాలు, పరిశ్రమల అభివృద్ధిలో సహకారం కోసం భారత్, సింగపూర్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదిత ఒప్పందం ద్వారా భారతీయ శిక్షణా సంస్థలు తమ పాఠ్యప్రణాళికలను, శిక్షణా సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి దోహదపడుతుంది., పరిశ్రమల మరింత భాగస్వామ్యంతో దేశీయ మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రోత్సహించడానికి తోడ్పడుతుందని భావిస్తున్నారు.

ఈ ఒప్పందం గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆత్మ నిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా ఉందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు అన్నారు. భారతదేశ విమానయాన వ్యవస్థను బలోపేతం చేయడానికి, యువతకు నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాలను కల్పించడానికి, ఏవియేషన్ MRO రంగంలో ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఈ అవగాహన ఒప్పందం మరో ముఖ్యమైన ముందడుగు అని మంత్రి పేర్కొన్నారు.

NSD

SHIVRAJ-NAYI CHETNA CAMPAIGN

మహిళల భద్రత... గౌరవం ఆర్థిక స్వయం సమృద్ధితో పాటు సమాంతరంగా సాగాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో నయీ చేతనా - పహల్ బద్లావ్ కీ జాతీయ లింగ సమానత్వ ప్రచార ఐదవ సంచికను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ... మహిళా సాధికారత అనేది వారి హక్కులను రక్షించడానికే పరిమితం కాదని, వారు నాయకత్వం వహించడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో సమానంగా భాగస్వాములయ్యేలా తీర్చిదిద్దడమేనని అన్నారు.

S/B – SHIVRAJ SINGH CHOUHAN

NSD

REV JITENDRA SINGH-CII

2030 నాటికి భారత దేశ బయో ఎకానమీ 300 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటుందని, భవిష్యత్తులో పారిశ్రామిక విప్లవానికి బయోటెక్నాలజీ కీలక చోదకశక్తిగా నిలవనుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో జీనోమిక్స్, మల్టీ-ఓమిక్స్ ద్వారా భవిష్యత్ బయో ఎకానమీకి ఊతమివ్వడం అనే ఇతివృత్తంతో నిర్వహించిన సీఐఐ గ్లోబల్ జీనోమిక్స్ సదస్సు 2026లో మంత్రి ప్రసంగించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సరికొత్త ఆవిష్కరణలను పరిశ్రమల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు ఈ సదస్సు కీలక వేదికగా నిలిచిందని మంత్రి తెలిపారు.

2014లో దేశంలో 50 నుంచి 60 వరకు ఉన్న బయోటెక్ స్టార్టప్‌ల సంఖ్య ప్రస్తుతం 11 వేలకుపైగా పెరిగిందని జితేంద్ర సింగ్ వెల్లడించారు. జీనోమిక్స్, మల్టీ-ఓమిక్స్, అధునాతన బయోటెక్నాలజీ రంగాల్లో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు పరిశ్రమలు, స్టార్టప్‌లు, పెట్టుబడిదారులు మరింత పెట్టుబడులు పెట్టాలని, చురుకుగా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ప్రపంచ ఆర్థిక

పోటీతత్వాన్ని ప్రభావితం చేసే వ్యూహాత్మక సాంకేతిక రంగంగా బయోటెక్నాలజీ ఎదుగుతోందని మంత్రి పేర్కొన్నారు.

NSD

PRAHLAD JOSHI - MEETING

భారతీయ విద్యా విధానానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పెంచేందుకు,.... విదేశాల్లో ఉన్నత విద్యాసంస్థల క్యాంపస్‌ల ఏర్పాటుకు, భారత్‌లో విదేశీ విశ్వవిద్యాలయాలకు కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రల్హాద్ జోషి తెలిపారు.న్యూఢిల్లీలో నిన్న విద్యాశాఖకు సంబంధించిన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ తొలి సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు.దేశంలో ప్రస్తుతం సుమారు 21 విదేశీ ఉన్నత విద్యాసంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. విదేశాల్లో సీబీఎస్ఈ పాఠశాలలకు పెరుగుతున్న ఆదరణ భారతీయ విద్యా కార్యక్రమాల విశ్వసనీయతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

NSD

INDIA-NETHERLANDS TALKS

సముద్ర రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్, నెదర్లాండ్స్ దేశాలు చర్చలు జరిపాయి. ఓడరేవుల ఆధునికీకరణ, స్మార్ట్ సముద్ర మౌలిక సదుపాయాలు, గ్రీన్ షిప్పింగ్ కారిడార్లు, పర్యావరణహిత ఇంధనాలు, అంతర్గత జలరవాణా మార్గాలు, నౌకా నిర్మాణం వంటి అంశాలపై చర్చించినట్లు భారత రాయబార కార్యాలయం తెలిపింది. నిన్న హేగ్‌లో జరిగిన ఈ చర్చల్లో భారత ఓడరేవులు, జలమార్గాల శాఖ సహాయ మంత్రి శంతను ఠాకూర్, నెదర్లాండ్స్, జల నిర్వహణ శాఖ మంత్రి విన్సెంట్ కరేమన్స్ పాల్గొన్నారు. మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 కింద భారత్ చేపడుతున్న ఓడరేవుల

అభివృద్ధి ప్రణాళికలకు, నెదర్లాండ్స్ సముద్ర ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని అనుసంధానించడమే ఈ చర్చల లక్ష్యమని భారత రాయబార కార్యాలయం పేర్కొంది.

NSD

MORN. ECI- STATES

ప్రస్తుత ఓటర్ల జాబితాల్లో ఓటర్ల వివరాలకు సంబంధించి తప్పులు లేదా పొరపాట్లు ఉంటే వాటిని గుర్తించి సరిదిద్దాలని ఎన్నికల సంఘం 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం కొనసాగుతున్న SIR భాగంగా ఈ చర్యలు చేపట్టాలని ఎన్నికల సంఘం సూచించింది. ఓటర్ల పేర్లు, పుట్టిన తేదీలు వంటి వివరాల్లో తప్పులను గుర్తించి సరిచేసేందుకు, సంబంధిత ఓటర్ల ప్రస్తుత వివరాలను ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో సేకరించిన సమాచారంతో పోల్చి పరిశీలించాలని ప్రధాన ఎన్నికల అధికారులకు రాసిన లేఖలో పేర్కొంది.

NSD

WOMEN'S HOCKEY

భోపాల్‌లో జరుగుతున్న మహిళల ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ అద్భుత ప్రదర్శన కనబరిచింది.జపాన్‌పై 4-0 గోల్స్ తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. భారత్ తరఫున దీపిక రెండు గోల్స్ చేయగా, లాల్‌రెమ్సియామి, నేహా ఒక్కో గోల్ సాధించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నవనీత్ కౌర్ ఎంపికయ్యారు. ఈ విజయంతో భారత మహిళల జట్టు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానానికి చేరుకుంది. మరో మ్యాచ్‌లో చైనా కొరియాపై 1-0తో విజయం సాధించగా, మలేషియా థాయ్‌లాండ్‌ను 4- 0తో ఓడించింది. ఈరోజు జరిగే సెమీఫైనల్లో భారత్ మలేషియాతో తలపడనుంది.

NSD

JEE-LAST DATE

జేఈఈ మెయిన్ పరీక్ష మొదటి సెషన్ కు ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకునేందుకు ఈ రోజు చివరి తేదీ. నిన్నటి వరకు 15 లక్షల 73 వేల 18 దరఖాస్తులు నమోదయ్యాయని సోషల్ మీడియా వేదికగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. వీటిలో 13 లక్షల 96 వేల 7 మందికి పైగా అభ్యర్థులు పరీక్ష రుసుము చెల్లించినట్లు ఎన్‌టీఏ తెలిపింది.

NSD

TRIPTI MP-I

26.11.2026

MORN. PM-PRAGATI MEETING

Prime Minister Narendra Modi chaired the 55th meeting of PRAGATI, a multi-modal platform aimed at fostering Pro-Active Governance and Timely Implementation yesterday. He reviewed five critical infrastructure projects in the road, power, coal and railway sectors, with a total cost of over 78 thousand crore rupees. The Prime Minister said, timely execution of these projects must be accompanied by high standards of construction quality.

PM Modi also reviewed the Industrial Training Institute (ITI) ecosystem, including the implementation of the Pradhan Mantri Skilling and Employability Transformation through Upgraded ITIs (PM-SETU). He called for close collaboration between States, ITIs and industry to translate these partnerships into better training and employment opportunities for young people. The Prime Minister called upon Public Sector Undertakings to assess their future manpower requirements and strengthen linkages with ITIs for training and recruitment in relevant trades. He highlighted the potential of locally relevant skilling to improve employment opportunities closer to home. Mr Modi noted that stronger links between ITIs and local employers could expand employment opportunities closer to home and help reduce distress-driven migration. He also advocated a 'Classroom-Company-Career' (3C) approach to ITI education, linking classroom learning with practical experience in industry, followed by employment and career progression.

Reviewing the road project, the Prime Minister called for expeditious implementation and highlighted the need to focus on outcomes over

outlays. While reviewing the coal project, Mr Modi emphasised that rehabilitation and resettlement should be undertaken in a timely and dignified manner alongside timely project implementation.

<><> CB/SAUMYA/ANAND/ 0448

TRIPTI MP-I

26.11.2026

MORN. CONSTITUTION DAY

The Constitution Day (Samvidhan Diwas) is being observed today to commemorate the adoption of the Constitution of India by the Constituent Assembly on this day in 1949. Since 2015, the Constitution Day has been observed as an occasion to reflect upon the principles and values enshrined in the Constitution and renew the collective commitment to its ideals. The observance seeks to strengthen constitutional awareness, promote responsible citizenship and encourage active participation in upholding the democratic values of the nation.

On the occasion, the Ministry of Parliamentary Affairs will facilitate an online reading of the Preamble to the Constitution through the MyGov portal in 23 languages, comprising 22 Scheduled Languages and English. Various activities are being organised across the country by Ministries and Departments of the Government, State and Union Territories Governments, autonomous bodies and institutions to mark the occasion. The Ministry noted that various awareness and outreach activities are also being undertaken through digital platforms and community-based initiatives to promote understanding of the Constitution and its significance in the country's democratic framework.

Dr Ambedkar Foundation, under the Ministry of Social Justice and Empowerment, will organise the Constitution Day Celebration at Dr Ambedkar International Centre in New Delhi today. Union Minister for Social Justice and Empowerment Dr Virendra Kumar and Former Chief Justice of India Justice Uday Umesh Lalit will attend the programme. Mr Lalit will lead the reading of the Preamble and deliver the Constitution Day Lecture on the subject 'Constitutional Governance and the Legacy of Dr B R Ambedkar'.

<><>CB/SAUMYA/ANAND/ 0524

ANAND SAURABH EP-I 25.11.2026

REV JITENDRA SINGH-CII

Science and Technology Minister Dr Jitendra Singh today said that India's bio-economy is set to reach 300 billion Dollars by 2030, with biotechnology set to drive the next Industrial Revolution. He said this while addressing the CII Global Genomics Summit 2026, themed 'Powering the Next Bioeconomy through Genomics and Multi-omics', at New Delhi. Dr. Jitendra Singh said the summit provided an important platform to bring together the frontiers of science and technology with industry participation, translating scientific discoveries into healthcare solutions, economic opportunities and overall national development. He appreciated CII for bringing together industry representatives, startups and other stakeholders to advance India's biotechnology ecosystem. Highlighting that Biotech Startups increased from 50-60 in **2014** to 11,000 at present, the minister urged industry leaders, Startups and investors to seize emerging opportunities through greater investment and participation in genomics, multi-omics and advanced biotechnology. The Minister noted that biotechnology is now emerging as a strategic technology platform that will shape the future of healthcare, agriculture and global economic competitiveness. He appealed to businesses to adapt to the rapidly changing technological landscape to stay relevant. The Minister noted that the summit provided an important platform to bring together the frontiers of science and technology with industry participation, translating scientific discoveries into healthcare solutions, economic opportunities and overall national development. The Minister also hailed CII, for bringing together industry representatives, startups and other stakeholders to advance India's biotechnology ecosystem.

<><><>ABHINAV/SUPARNA/2019 HRS

ANAND SAURABH EP-I 25.11.2026

PRAHLAD JOSHI - MEETING

Union Minister for Education Pralhad Joshi has said that the government is expanding the global footprint of the Indian Knowledge System by setting up campuses of higher education institutions overseas and facilitating foreign universities in India. Chairing the first meeting of the Consultative Committee of Parliament for the Ministry of Education in

New Delhi today, Mr. Joshi informed that around 21 foreign higher education institutions are currently operational in the country, alongside joint academic and research collaborations. He added that the demand for CBSE schools abroad demonstrates the credibility of Indian education programmes. Minister of State for Education Jayant Chaudhary and senior officials of the Ministry also attended the meeting. During the session, Members of Parliament were briefed on initiatives promoting the internationalisation of Indian education, including the issuance of 17 Letters of Intent to foreign universities from the UK, the USA, Australia and Italy under UGC regulations. The Department of Higher Education also outlined programmes such as Bharat Innovates, SPARC, GIAN, DASA and the Study in India portal. The Department of School Education and Literacy informed the Members that the National Education Policy 2020 and the aspiration of Viksit Bharat 2047 are guiding a transformative shift in the Indian education system. The Department also informed the committee that 268 CBSE schools are functional across 26 countries, supported by an overseas regional office in Dubai. The Members gave suggestions on vocational education and expanding the network of Indian educational institutions abroad.

RAJNEESH/ANAND/ 2105 HRS

ANAND SAURABH EP-I
25.11.2026
UREA PLANTS-APPROVED

The government has approved six new urea plants in brownfield category under the national investment Policy for Urea (NIPU)-2026- with an investment of approximately 54 thousand crore rupees. The government has taken this step toward strengthening agricultural resilience, ensuring fertilizer security, and achieving self-reliance in urea production. These Urea Plants are MFL-Madras in Tamil Nadu, NFL Nangal in Punjab, KFL-Shahjahanpur in Uttar Pradesh, Matix-Panagarh in West Bengal, CFCL Gadepan in Rajasthan and IIPL-Jagdishpur in Uttar Pradesh. Ministry of Chemicals and Fertilizers said that MFL-Madras, a PSU brownfield project with an annual installed production capacity of 12.7 Lakh Metric Tonnes, will replace the existing unit, which is over 60 years old. NFL Nangal is a PSU brownfield project which will replace around 50 to 55 years old plant with an annual installed production capacity of 12.7 LMT.

KFL-Shahjahanpur which is cooperative brownfield project of (KRIBHCO) will expand the unit commissioned in 1995, with an annual installed production capacity of 12.7 LMT. Matix-Panagarh is a private brownfield project which is being built with an annual installed production capacity of 12.7 LMT on an existing modern plant commissioned in 2017. CFCL Gadepan, a private brownfield project will expand the complex operational since 1994, with an annual installed production capacity of 12.7 LMT. IIPL-Jagdishpur, a private brownfield project proposes a 12.7 LMT annum capacity addition at the plant established in 1988. The Ministry added that each brownfield project, estimated at a capital cost norm of around nine thousand crore rupees will advancine India toward self-reliance in urea production while generating employment.

<><>ANAND/1924 HRS

ANAND : GOPAL NP-II 25.11.2026

WOMEN'S HOCKEY

India put up an excellent performance and defeated Japan 4-0 in the Women's Asian Hockey Champions Trophy being held in Bhopal. With this win, Team India continued its strong run in the tournament. Deepika scored two goals for India, while Lalremsiami and Neha scored one goal each.Navneet Kaur was named Player of the Match. After the victory, Navneet Kaur said, "The whole team is playing very well. This award is for the entire team."With this win, the Indian women's hockey team has moved up to number four in the world rankings. Speaking about the improved ranking, Navneet Kaur said, "This is a motivation for our team. Before coming to the tournament, we knew that if we played well, we could improve our ranking. The team had that mindset, and we have achieved our goal."In the second match of the day, China defeated Korea 1-0. In the first match of the day, Malaysia defeated Thailand 4-0. The semi-final matches will be played on November 27. India will face Malaysia in the semi-final. The bronze medal match will be played on November 28 at 4:30 PM, followed by the gold medal match at 7 PM. The 10-day Women's Asian Champions Trophy in Bhopal will conclude with the final.

<><><>ABHINAV GOEL/BHOPAL/MAIL/2135

TRIPTI MP-I

26.11.2026

MORN. ECI- STATES

The Election Commission of India has asked the Chief Electoral Officers of 25 States and Union Territories to identify and rectify incorrect or erroneous entries in the particulars of electors in the existing electoral rolls during the ongoing Special Summary Revision (SSR). In a letter to the Chief Electoral Officers, the Commission said that, to identify and rectify errors in particulars such as names and dates of birth, the existing electoral details of the concerned electors should be compared with the corresponding information collected during the Special Intensive Revision. The Commission said that wherever a mismatch is noticed, it should be flagged for verification and necessary corrective action. For this purpose, Booth Level Officers, or BLOs, will visit the concerned electors during the ongoing SSR to verify their particulars and obtain duly filled-in and signed Form 8, wherever required. The Commission added that the Assistant Electoral Registration Officer or the Electoral Registration Officer will examine and dispose of such applications in accordance with the prescribed procedure.

<><> Anand 0530

TRIPTI MP-I

26.11.2026

JEE-LAST DATE

Today is the last day to register for the first session of the JEE (Main) examination, with the inclusion of a late fee. The National Testing Agency (NTA) has informed in a social media post, that till yesterday 15 lakh 73 thousands 18 registration forms have been submitted, of which more than 13 lakh 96 thousands 7 candidates have successfully completed their fee payment. <<>>

CB/ 0536

TRIPTI MP-II26.11.2026

INDIA-NETHERLANDS TALKS

India and the Netherlands have held talks on strengthening maritime cooperation, with a focus on port modernisation, smart maritime infrastructure, green shipping corridors, sustainable fuels, inland

waterways and shipbuilding. Union Minister of State for Ports, Shipping and Waterways, Shantanu Thakur, led the Indian delegation in bilateral talks with Dutch Minister of Infrastructure and Water Management, Vincent Karremans, in The Hague yesterday.

In a social media post, the Indian Embassy said the discussions aimed to align India's port-led growth plans under the Maritime Amrit Kaal Vision 2047 with Dutch expertise in maritime engineering. Minister Shantanu Thakur arrived in the Netherlands yesterday on a three-day official visit. During the visit, he will hold high-level ministerial meetings and interact with industry representatives to advance bilateral cooperation in the maritime sector.

The visit follows External Affairs Minister Dr. S. Jaishankar's meeting with Dutch Foreign Minister Tom Berendsen in New Delhi on the 22nd of this month.

CB/NET/IANS/ 0545

TRIPTI MP-I 26.11.2026

CABINET- MoU

The Union Cabinet has approved the signing of a Memorandum of Understanding (MoU) between India and Singapore on cooperation in skills and industry development in the Aviation Maintenance, Repair and Overhaul (MRO) sector. The proposed cooperation will help Indian training institutions strengthen their curricula and training capabilities through knowledge exchange and industry exposure. It is also expected to promote the development of domestic MRO infrastructure through greater industry participation and, over time, reduce India's dependence on overseas maintenance services.

Welcoming the decision, Civil Aviation Minister Ram Mohan Naidu said the agreement would have a significant impact and is closely aligned with Prime Minister Narendra Modi's vision of Atmanirbhar Bharat. He said the MoU marks another important step towards strengthening India's aviation ecosystem, creating skilled employment opportunities for the youth and advancing the vision of Atmanirbhar Bharat in the aviation MRO sector.

CB/Anand/ 0643